కర్నూలు । నంద్యాల
వార్త
25 జూన్ , 2023 ఆదివారం పేజీలు 4

## టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక..

**బనగానపల్లె, జూన్24, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో నియోజకవర్గంలోని సంజామల మండలం ఆకుమల్ల గ్రామానికి చెందిన బోయ కంబగిరిస్వామి,బోయ రామాంజనేయులు, బోయ రవీంద్ర,బోయ షేక్షావలి,బోయ నూరుషావలి,బోయ దోసకాయల సుబ్బయ్య, బోయ దోసకాయల నాగరాజు,బోయ రమేష్,షేక్ రఫి మరియు పురుషోత్తం, ఓబులేసు, కొండయ్య, ఆనంద్, గోసుల ఓబులేసు, శ్రీరాముల నాగరాజు,శ్రీరాముల రవిలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.టీడీపీ నుంచి వైసీపీలో చేరిన వారందరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం అరు ్హలైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగు తుందని ఆయన చెప్పారు. పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీలో చేరడం జరుగుతుందని ఆయన చెప్పారు. 2024 ఎన్నికల్లో ప్రతిఒక్కరు కష్టపడి పనిచేసి



మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని చేసుకోవాలన్నారు. అప్పుడు మళ్లీ కులాలకు,మతాలకు,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుమల్ల గ్రామ ఎంపిటిసి గౌరుగారి కిరణ్‌కుమార్‌రెడ్డి, గౌరుగారి వెంకటేశ్వరరెడ్డి,సొసైటీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శీలారెడ్డి,రమణారెడ్డి,మహేశ్వరరెడ్డి,కిరణ్,సుబ్బారెడ్డి,బోయ శ్రీనివాసులు, సుంకన్న, రాజన్న,కుళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే రాష్ట్ర భవిష్యత్తు

**-ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి**



**నంద్యాల క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థి చదువు బాధ్యత అంతా మీ జగన్‌మామయ్య చుసుకుంటున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణం లోని కెఎన్ఎం మున్సిపల్ హైస్కూల్ ఉన్నత పాఠశాలలో అల్ మైనార్టీస్ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో నంద్యాల ఉర్దు మీడియం పదవత రగతి లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిల్ చైర్మన్ మాబున్నిసా చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, డిక్షనరీలు అందజేసి ఘనంగా సన్మానిం చారు. అలాగే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించిన ఉపాధ్యాయులకు ప్రొత్సాహం అందించిన తల్లిదండ్రులకు అతిథులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లను ప్రతే ్యకంగా అభినందించారు. గత ప్రభుత్వాలు ఓటు హక్కులేని విద్యార్థు లతో అవసరం లేదని విమర్శించారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండా లంటే విద్య ఒక్కటే మార్గ మని తలంచిన ఆయన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల బంగారు చదువులకు ఏవరు మరెక్కడా వ్యయం చేయనంత ఖర్చుచేశారని తెలిపారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన, నాడు నేడు ద్వారా పాఠశాలలు, కళాశాలల అధునీకరణ నిర్మాణాలు చేపడుతున్నార న్నారు. దేశ చరిత్రతో విద్య విప్లవానికి శ్రీకారం చుట్టారని సిఎంను కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిల్ వైస్‌చైర్మన్లు గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి, కౌన్సిలర్లు అబ్దుల్ మజీద్, కో-అప్షన్ మెంబరు సలాముల్లా, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సిద్దం శివరాం, హెచ్ఎం అసదుల్లా ఉశేన్, అబులైజ్, ఇమ్రాన్‌బాష, మాలిక్‌బేగ్, ముర్తుజా, అమీరిద్దిన్, షెక్ మహమ్మద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కర్నూలు ఆయిల్స్ వారి ఇంటిని సంధర్శించిన కేంద్ర మంత్రి

**కల్లూరు,జూన్ 24,ప్రభాతవార్త:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 సంవత్సరాల పరిపాలనలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా శనివారం కరూనలు నగరంలోని కృష్ణానగర్‌లో ఉనన దామోదర ఆయిల్‌మిల్ (కరూనలు ఆయిల్) ఇంటిని కేంద్ర కమ్యూనికేషన్ మంత్రి దేవాన్ సిన్హా చౌహాన్ సందర్శించారు. ఈ సంధర్భంగా కర్నూలు అయిల్స్ యజమానులు సంఫీరెడ్డి మహేశ్వర్‌రెడ్డి రాజేషరెడ్డి వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో మాట్లాడుతు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ఇండియా ఇండియాలో వచ్చిన భారీ చిన్న మధ్య తరహా పరిశ్రమలు 5జి 6జి సమాచార విప్లవం ప్రధాన మంరతి ఆవాహా యువజన పథకాలు వంటి ఎన్నో పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులైన సర్వేశరెడ్డి, సురేష్‌రెడ్డి, రామోహన్‌నాథ్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది రామసుబ్బారెడ్డి, బిజెపి ప్రముఖులు కపిలేశ్వరయ్య, విట్టా రమేష్, పార్థసారధి, కర్నూలు మద్దిలేటి, నరసింహ్మావర్మతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఐఐఐటిడిఎంకెకు దేశంలోనే.. ప్రత్యేక గుర్తింపు

- : కర్నూలు పర్యటనలో భారత సమాచార ప్రసార శాఖ
- : సహాయ మంత్రి దేవుసిన్హ్ చౌహాన్
- : ఐఐఐటిడిఎంకె అభివృద్ధికి మరిన్ని నిధులు
- : త్వరలో సెకండ్ డిపిఆర్ సిద్ధం చేయనున్న విద్యా సంస్థ
- : విద్యా సంస్థ అభివృద్ధికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటా - టీజీ వెంకటేష్





**కర్నూలు నగరంలో ఉన్న ఐఐఐటిడిఎంకె విద్యాసంస్థ వలన కర్నూలుకు దేశంలోనే గుర్తింపు వస్తుందని భారత సమాచార ప్రసార శాఖ ప్రసార శాఖ సహాయ మంత్రి సహాయ మంత్రి దేవ్ సిన్హా జెసింగ్ భాయ్ చౌహాన్ అన్నారు. శనివారం కర్నూలు పర్యటనకు వచ్చిన ఆయన కర్నూలుకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్‌తో కలిసి కొన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు. పార్టీ కార్యక్రమాల అనంతరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐఐటిడిఎంకె) విద్యాసంస్థను సందర్శించారు.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

మంత్రి దేవ్ సిన్హా జెసింగ్ భాయ్ చౌహాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విద్యా మరియు పరిశోధనా సంస్థ అయిన ఐఐఐటిడిఎంకె సంస్థ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. మొదటి డిపిఆర్‌లో భాగంగా రూ.256 కోట్లు ఇచ్చామన్నారు. ఇంకా అభివృద్ధికి సంబంధించి అవసరమైన రెండవ డిపిఆర్ సిద్ధం చేస్తే మరిన్ని నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి చౌహాన్ వివరించారు. కాగా విద్యాసంస్థలో జరిగే పరిశోధన అంశాలలో 5జి కి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు.

• వివరాలు 2లో

## త్రిబుల్ ఐటి కాలేజీని.. సందర్శించిన కేంద్రమంత్రి

**కర్నూలు రూరల్,జూన్ 24, ప్రభాతవార్త :** కోడుమూరు నియోజకవర్గంలోని త్రిబుల్ ఐటి కాలేజీని కేంద్రమంత్రి దేవ్ చౌహాన్ శనివారం సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ఆద్వర్యంలో కేంద్రప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్బంగా కర్నూలు జిల్లాలో పూర్తి కేంద్ర నిధులతో నిర్మించబడిన త్రిబుల్ ఐటి కాలేజీపైన జాతీయ జెండాను ఆవిష్కరించినట్లు తెలిపారు. అలాగే అక్కడ తరగతులు జరుగుతున్న విశేషాలు కాలేజీ డైరెక్టర్ వివరించారు. అంతకుముందు కేంద్ర మంత్రి దేవ్ చౌహాన్‌కు స్థానిక బిజెపి నాయకులు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియో జకవర్గ ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్,కన్వీనర్ సద్దల మధుకిషోర్,నాయకులు పాల్గొన్నారు.



## అమ్మఒడి కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి

- పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం తగదు
- విద్యార్థుల తల్లిదండ్రులకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫోన్....

**నంద్యాల విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యాశాఖను రాష్ట్రస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యా సంస్కరణలను కిందస్థాయిలో అమలుపరిచేందుకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రతే ్యక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఈనెల 28వ తేదిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని తల్లుల ఖాతాలో నిధులు జమచేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఆరోజున రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు కొత్త యూని ఫాంలో స్కూల్స్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రతి తల్లికి రూ.13 వేలు సొమ్ము వారి ఖాతాలో జమచేస్తామన్నారు. తల్లులను చైతన్యపరిచి విద్యార్థులను పాఠశాలలకు సక్రమంగా పంపేవిధంగా హెచ్ఎంలు, ఎంఇఒలు, డిప్యూటి డిఇఒలు, డిఇఒలు ఆర్జేడిలు ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలలు ప్రారంభమయిన దృష్ట్యా సోమవారం నుంచి రెండు పూటల పాఠశాలలు నిర్వహించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దగ్గర టైంటేబుల్ ఉండాలన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విధులు నిర్వహించాలి. గ్రామంలో తిరిగి విద్యా ర్థులను పాఠశాలల్లో ఎన్‌రోల మెంటు చేయాలని అయా పాఠశాలల అభివృద్ది నివేదికలు కరపత్రాల రూపంలో తల్లిదండ్రులకు పంచాలి. తరగతుల వారిగా ఏ రోజు అడ్మిషన్లు ఆరోజు ఉన్నతాధికారులకు చేరవేయాలి. జగనన్న విద్యాకానుక ప్రతి పిల్లవానికి చేయాలి. విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సోమవారం నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు కు 50 మంది ప్రకారం జెవికే కిట్లు అందాయా



లేదా అనే అంశాలను తల్లిదండ్రులతో చర్చించనున్నారు. విద్యార్థుల నోట్ బుక్కులు, టెస్టు బుక్కులు కరెక్షన్ చేయాలని లేనిపక్షంలో టీచర్లపై చర్యలు తప్పవన్నారు. లెసన్ ప్లాన్‌లు, సిలబస్ అప్‌డేట్‌గా ఉండాలి. ఫేసియల్ అటెండెన్స్ తప్పనిసరిగా ఉండాలి. బైజ్యూస్ ట్యాబ్‌లు విద్యార్థు లు అందరు ఉపయోగించేలా చూడాలి. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమావేశాలు నిర్వహించు కోవాలి. విద్యార్థులకు ఇచ్చే గుడ్డు 45 నుంచి 52 గ్రాములు ఉండాలి. పిల్లల వద్ద ఎటువంటి పైసలు వసూలు చేయరాదు. హెచ్ఎం, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహారించాలి. చదువులో వెనకబడిన 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఉదయం సాయంత్రం తరగతులు నిర్వహించాలి. 1, 2 తరగతులపై ఎంఇఒలు దృష్టిపెట్టి చదవడం, రాయడం చక్కగా నేర్పించాలి. నిబంధనలు పాటించి హెచ్ఎంలు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు విద్యార్థు లతో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషిచేయాలని పేర్కొన్నారు.

## సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా.. సుపరిపాలన..
## అందిస్తున్న వైయస్ జగన్

**-కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు**

**-ఎమ్మెల్యే రామిరెడ్డి**

**కోవెలకుంట్ల, జూన్ 24, ప్రభాతవార్త:** జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం సంజామల మండలం నొస్సం గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా పరిషత్ మాజీ జడ్పీచైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ప్రముఖులు పూలమాలలతో స్వాగతం పలికారు. ఈసందర ్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైయస్ఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తు ప్రజాసమస్యలు ప్రజలతోనే నేరుగా తెలుసుకోవడం జరిగింది. సురక్ష పథకం ద్వారా ప్రభుత్వ పథకాలు లబ్దిపొందన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిచేకూరే విధంగా ప్రజాప్రతినిధులకు, అధికారులకు సిఎం అదేశాలు ఇచ్చారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎక ్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే మన నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లి ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే ప్రజలందరికి మళ్లి సంక్షేమ పథకాలు లబ్దిపొందడం జరుగుతుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మనమంతా ముఖ్యమంత్రికి అండగా ఉండాలని ప్రజల అశీస్సులతో ముఖ్యమంత్రిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెడిసిసి సొసైటి చైర్మన్ గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, బోనం సంతోష్‌కుమార్, మల్కిరెడ్డి రఘురామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ దారెడ్డి సుధాకర్‌రెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ బైరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ తప్పెట వెంకటేశ్వర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.



## సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి..!

**చాగలమర్రి, జూన్24, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని 2,3సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు రాష్ట్ర వైసీపీ మైనార్టీసెల్ కార్యవర్గ సభ్యులు షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలను అత్యున్నత స్థితికి తీసుకురావాలనే జగనన్న సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు.పథకాలు అందుతున్నాయా లేదా పాలన ఎలా ఉంది సమస్యలు ఉన్నాయా లేవా అని తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదని విమర్శించారు.ఇప్పటి వరకు అందజేసిన పథకాలతోపాటు జగనన ్న సురక్ష పేరుతో ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,ఎంపిటిసిలు



ఫయాజ్,లక్ష్మిరెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు గిజ్జిగారి ఇబ్రహీం,ఆర్ఎస్ఎస్ రమణ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాహీద్, సింగిల్‌విండో అధ్యక్షుడు దస ్గిరి,వైసీపీ నాయకులు గణేష్‌రెడ్డి,కలుగొట్లపల్లె బ్రహ్మానందరెడ్డి,బొల్లవరం శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ,కొండయ్య,షబ్బీర్,అబ్దుల్లా,రమణారెడ్డి,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,తహసీల్దార్ విజయ్‌కుమార్,ఎంపిడివో మహబూబ్ దౌలా,ఏవో రంగనేతాజీ,ఏఈఒ కొండారెడ్డి,షాజహాన్,షఫి వుల్లా,ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ సుదర్శన్‌రావు,పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

## 29 న శ్రీస్వామివారికి సహస్రఘూట్టాబిషేకం

**శ్రీశైలం(ప్రాజేక్టు, జూన్24, ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 29 వతేదిన శ్రీస్వామివారికి సహస్రఘూట్టాబిషేకం నిర్వహించడం జరుగుతుందని శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న పరిపాలన భవన సమావేశ మందిరంలో శుక్రవారంనాడు విలేఖర్ల సమావేశంలో పునర్దుఘాటించారు.ఈ సందర ్భంగా వారు మాట్లడుతూ సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉండాలనే సంక ల్పంతో 29వ తోలి ఏకాదశి పర్వదినం రోజున శ్రీమల్లికార్జున స్వామివారికి సహస్రఘట్టబిషేకం నిర్వహించడం జరుగుతుందని వివరిం చారు. అదే విధంగా 27 నుండి 29 వరకు జపపారాయణలు జరిపించడం జరుగుతుందని వెల్లడిపరిచారు. సహ స్రఘట్టాబిషేకం సందర్బంగా 29న అన్ని ఆర్జిత సేవలు కూడా నిలుపుదల చేయడం జరుగుతుం దని పేర్కన్నారు. సహస్ర ఘట్టాబిషేకం కారణంగా ఆ రోజుఅంతా స్వామివారు ఘట్టాబిషేక జలంలోనే ఉంటారని తెలిపారు. మరుసటి రోజు 30న వేకువ



జామున మంగళవాయిద్యా లకు ముందుగా ఘట్టాబిషేకం జలాన్ని తోలగించి యధావిధిగా ఆలయ కైంక ర్యాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కావున భక్తులు అందరు కూడా 29న ఆర్జితసేవల నిలుపుదల విషయాన్ని గమనించవలసిందిగా తెలిపారు.

## రాష్ట్రంలో నలుదిశలా నగరాభివృద్ది



**కర్నూలు మున్సిపల్, జూన్ 24, ప్రభాతవార్త:** నగరంలో నలుదిశాల అభివృద్ది విస్తరిస్తున్నామని నగర మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు. శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్థాయి సంఘం సమావేశం జరిగింది. సమావేశానికి కమిషనరు భార్గవ్‌తేజ, సభ్యులు పల్లవి, సాన శ్రీనివాసులు, వైజ అరుణ, మల్లిఖార్జున, రాజేశ్వర్‌రెడ్డిలు హాజరయ్యారు. సమావేశంలో మొత్తం 26 తీర్మాణాలను అమోదించగా రూ.8.30 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ది పనులకు కేటాయించారు. ఇందులో ప్రధానంగా నగరంలోని ఉన్న 47 బస్ షెల్టర్‌లకు మరమ్మత్తులు, మాంసపు వ్యర్థాలను సేకరించేందుకు టెండరు పిలుచుట, పలు వార్డుల్లో వివిధ అభివృద్ది పనులకు నిధులు కేటాయింపు వంటివి ప్రధానంగా ఉన్నాయి. సమావేశంలో ఎం హెచ్ ఓ విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, డిసిపి మోహన్, ఎంఈలు శేషసాయి, షాకిర్, అకౌంట్స్ అఫీసరు చుండి ప్రసాద్, డిపిఆర్ఓ వెంకటలక్ష్మీ, సీనియర్ అసిసె ్టంటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**ఆదోనిలీగల్, జూన్24, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణానికి చెందిన బోయ వీరేష్ (38) అనే వ్యక్తి ఆదోని-ఇస్వీ అప్ రైలే ్వ లైన్ కి.మీ. యే.495/33 వద్ద శనివారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని రైలే ్వ ఎస్ఐ ఎం.రామస్వామి పరిశీలించారు. ఆత్మహత్య గల కారణాలపై ఆరా తీశారు. మృతుడు పట్టణంలోని వాల్మీకి నగర్‌కు చెందినవాడని, మృతుడు మద్యానికి బానిసై ఇంట్లో గొడవ పడుతూ ఉండేవాడని, భార్య రాజమ్మ మద్యం మానేయాలని ఎన్నోసార్లు బతిమిలాడినా మారకపోవడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య కాపురానికి రాదేమోనన్న భయంతో జీవితంపై విరక్తి చెందిన రైలు కింద పడి వీరేష్ ఆత్మహత్య చేసుకున్నాడని రైలే ్వ ఎస్ఐ వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి ధ్యేయం..!

**- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, జూన్ 24, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అనా ్నరు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాంను ఆస్పరి నూతన ప్రాజెక్టు సిడిపిఓ కె నిర్మలదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ సిఎం జగన్ నాడు-నేడు పథకం ద్వారా అంగన్‌వాడి కేంద్రాలకు మహర్థశ కల్పిస్తున్నారన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే బాలింతలు, గర్భవతులు,చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారాన్ని అందేలా చూడాలని సిడిపిఓకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి,డి శివలింగమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.5.85లక్షల ఆదాయం

**బేతంచెర్ల, జూన్24, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి శనివారం రూ.5,85,937ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామచంద్రుడులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్వామిఅమ్మవార్ల భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి.స్వామిఅమ్మవార్లకు వివిధ రూపాలల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఇందులో భాగంగా వివిధ సేవలు,లడ్డూప్రసాదం,కేశఖండన,టిక్కెట్ల విక్రయాలతో పాటు వసతిగదుల అద్దెల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు.స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు మాస్కులు ధరించడంతోపాటు కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.



# ఐఐఐటిడిఎంకె అభివృద్ధికి మరిన్ని నిధులు

**(మొదటి పేజీ తరువాయి ) :**

ఈ సంస్థను అత్యుత్తమ విద్యాసంస్థగా తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఐఐఐటిడిఎంకె అభివృద్ధికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరాలు ఉన్న తనను సంప్రదించాలని విద్యాసంస్థ అధికారులకు సూచించారు. ఈ సంస్థ అభివృద్ధికి తాము మొదటి నుంచి కృషి చేశామని మంత్రి చౌహాన్ కు ఆయన వివరించారు. అదేవిధంగా కర్నూలు అభివృద్ధికి సంబంధించి మరెన్నో ఆధునిక సంస్థలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుకుగాను 3,000 ఎకరాల స్థలం సిద్ధం చేశామని వివరించారు. ఈ సందర్భంగా ఐఐఐటిడిఎంకె లోని మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి కార్యకలాపాలను మంత్రి పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఐఐఐటిడిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ డివిఎల్ఎన్ సోమయాజులు మరియు సిబ్బంది, మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో బటన్‌లు నొక్కుతూ మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు.

ఐఐఐటిడిఎంకె 2015లో ప్రారంభించినప్పటి నుండి బోధన, పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలను ప్రొఫెసర్ సోమయాజులు కేంద్రమంత్రికి వివరించారు. 90 కోట్ల విలువైన మానవరహిత విమాన వ్యవస్థలు మరియు డ్రోన్‌లపై ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార మంత్రిత్వ శాఖ నుండి ప్రతిష్టాత్మకమైన మానవ వనరుల సామర్థ్యాన్ని పెంపొందించే ప్రాజెక్ట్‌ను సంస్థ పొందిందని ఆయన చెప్పారు. ఇందులో 30 కేంద్రీయ సంస్థలు నెట్‌వర్క్‌గా పనిచేస్తుండగా ఐఐఐటిడిఎంకె ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. అలాగే, ఇన్‌స్టిట్యూట్‌లో ప్రధానంగా శామ్‌సంగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్-బెంగళూరు నిధులు సమకూర్చిన శామ్‌సంగ్ ఇన్నోవేషన్ లాబొరేటరీ ఉంది. ఐఐఐటీడీఎం కర్నూలు అధ్యాపకులు డీఎస్‌టీ, సెర్బ్, సీఎస్ఐఆర్, ఇస్రో, డీఆర్‌డీవో నుండి సుమారు 5 కోట్లు పరిశోధన ప్రాజెక్టులను కూడా అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. 2023 ఆగస్టు చివరి నాటికి మొదటి దశ నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయని ఈ సందర్భంగా మంత్రికి తెలియజేసారు. అదే విధంగా మొదటి డిపిఆర్‌లో భాగంగా సుమారు 256 కోట్ల వ్యయంతో ఒక అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, నాలుగు విద్యా విభాగాలు, ప్రయోగశాలలు, సెమినార్ హాళ్లు, లెక్చర్ హాళ్లు, ఐదు హాస్టళ్లు, ఒక హిల్‌టాప్ డైనింగ్ హాల్, డైరెక్టర్ బంగ్లా, 20 స్టాఫ్ క్వార్టర్స్, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ మరియు ఇండోర్ స్టేడియం నిర్మించబడ్డాయని, రోడ్లు, నీటి లైన్లు, డ్రైనేజీ వ్యవస్థలు మరియు ల్యాండ్‌స్కేపింగ్ వంటి ఇతర మౌలిక సదుపాయాలు కూడా రాబోయే రోజుల్లో పూర్తి కానున్నాయని కేంద్రమంత్రికి తెలిపారు. ఐఐఐటిడిఎంకె లోని మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి కార్యకలాపాలను సమీక్షించిన కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి దేవుసిన్హ్ జెసింగ్‌భాయ్ చౌహాన్ అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశం చివరిగా కేంద్రమంత్రిని ఐఐఐటిడిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు సాలువతో సత్కరించారు. ఈ సమావేశంలో ఐఐఐటీడీఎం కర్నూలు సంచాలకులు, ప్రొఫెసర్ డాక్టర్ డీవీఎల్ ఎన్ సోమయాజులు, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, సైన్సెస్ విభాగాధిపతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**వెలుగోడు,జూన్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అబ్బుల్లాపురం గ్రామం వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటరామిరెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంగా ఉన్నారు. ఈ విషయం తెలియడంతో శనివారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఆయన గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు మండల ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో మెరిసిన విద్యార్థినీలకు జగనన్న ఆణిముత్యాలు ప్రధానం

**మద్దికెర,జూన్ 24,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో కెవిఆర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పదిలో మెరిసిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల బహుమతులను ఎంపిపి డిఎస్ అనితయాదవ్,సర్పంచ్ బండారు సుహాసినిలు మంచిమార్కులు తెచ్చుకున్న విద్యార్థినీలు చెరువు మెరిసి స్ఫూర్తికి మరియు గోళ్ల హిందూకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలేని వాడు వింత పశువు అవుతారని గ్రహించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అందరు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ ఎంఈఓ గోపాల్,హెచ్ఎం దేవేంద్రప్ప,మాజీ ఎంపిటిసి డి శ్రీనివాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆనంద్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,జూన్ 24,ప్రభాతవార్త :** ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు దుర్గానాయక్,కార్యదర్శి మోహన్ నాయక్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంఈఓ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రైవేటు,కార్పొరేట్ కళాశాలలు,పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా టెక్నో, ఒలంపియాడ్,ఐఐటి,జెఈఈ మెయిన్స్,నీట్, ఎంసెట్ తదితర కోచింగ్ పేర్లతో విద్యార్థుల దగ్గర నుండి లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే హాస్టల్ అనుమతులు లేకపోయినా వేలమంది విద్యార్థులతో హాస్టల్స్‌ని నడుపుతున్నారన్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు కాషన్ డిపాజిట్,దోబీ,పాకెట్ మనీ తదితర పేర్లతో ఫీజులు కట్టించుకుంటున్నారని,ప్రభుత్వం ప్రింట్ చేసి పుస్తకాలు కాకుండ కార్పొరేట్ కళాశాలలో సొంతంగా పబ్లికేషన్స్ ఏర్పాటు చేసుకుని రూ.10 నుండి రూ.15వేల వరకు విద్యార్థుల నుండి కట్టించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లి నాయక్,దివాకర్,జిత్తు,వెంకటేష్,ఆనంద్,వీరాంజనేయులు, సురేంద్ర,రియాజ్ తదితరులున్నారు.

## జగనన్న కాలనీని పరిశీలించిన ప్రత్యేక అధికారి

**నందికొట్కూరు,జూన్ 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని జగనన్న కాలనీని హౌసింగ్ ప్రత్యేక అధికారి రఘురాం పరిశీలించారు. శనివారం ప్రభుత్వం చేపట్టిన రీసర్వే యాప్ వివరాలను తెలుసుకున్నారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాలను సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, ఎం.పి.డి.ఓ.శోభారాణి, ఏఇ అరుణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొక్కరచేడు గ్రామంలో ఉన్న బిసి హాస్టల్‌ను ఆలూరుకు మార్చాలి



**ఆలూరు,జూన్ 24,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం కొక్కరచేడు గ్రామంలో ఉన్న బిసి హాస్టల్‌ను మూసివేయకుండ ఆలూరు మండల కేంద్రానికి మార్చాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మినారాయణ,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైనాలు వినతిపత్రం అందచేసి కోరారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి మైనా,లక్ష్మినారాయణలు మాట్లాడుతూ కొక్కరచేడు గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థులు, పక్క గ్రామాల విద్యార్థుల కొరకు బిసి హాస్టల్‌ను ఏర్పాటు చేశారన్నారు. అయితే గత మూడేళ్ల నుండి హాస్టల్ నందు విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందన్నారు. ప్రస్తుతం హాస్టల్‌లో 10మంది విద్యార్థులు మాత్రమే ఉండడంతో హాస్టల్‌ను మూసివేసేప్రయత్నంలో అధికారులు ఉన్నారన్నారు. అయితే ఆలూరు మండల కేంద్రంలో ఎస్‌సి సమీకృత హాస్టల్ ఉందని బిసి విద్యార్థులకు తక్కువ సీట్లు కేటాయించడంతో బిసి విద్యార్థులకు హాస్టల్‌లో చాలా తక్కువ అవకాశం ఉందన్నారు. అలాగే ఈ ప్రాంతంలో చాలామంది బిసిలు నిరుపేదలు కావడంతో వలసలు వెళుతున్న తరుణంలో తమ పిల్లలను చదివించుకోవాలనే ఆశతో హాస్టళ్లలో చదివించాలనుకుంటే బిసి విద్యార్థులకు సీట్లు లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు బిసి హాస్టల్‌ను ఆలూరుకు మార్చాలని అలాగే గర్ల్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు కూడా బిసి సీట్లు పెంచాలని మంత్రి జయరాంను వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి,నాయకులు షాకీర్,డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు గోవర్ధన్,ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ధనుంజయ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ హౌస్‌ను ప్రారంభించిన గౌరు



**కల్లూరు, జూన్ 24, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన నూతన హైదరాబాద్ స్వీట్ హౌస్‌ను టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయ అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**హొళగుంద,జూన్ 24,ప్రభాతవార్త :** ఎవరైనా కర్ణాటక మద్యం అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,ఆలూరు సిఐ వెంకటేష్‌లు అన్నారు. శనివారం అక్రమ మద్యం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో అస్పరి మండలం నగరూరు గ్రామానికి చెందిన ఈడిగ వీరబాబు అనే వ్యక్తి వద్ద నుండి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 35బాక్సులలో 3630 టెట్రాప్యాకెట్లు అందులో ఒరిజినల్ చాయిస్,డీలక్స్ విస్కీ 90ఎంఎల్,ఒక బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక మద్యంపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. కర్ణాటక మద్యం ఎవరైనా అమ్మినా,విక్రయించినా అట్టివారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని డిఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్ఫూర్తి కేంద్రం అధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**కర్నూలు మున్సిపల్ జూన్ 24, ప్రభాతవార్త:** స్థానిక ఇందిరాగాంధీ నగర్‌లోని సుందరయ్య భవన్ నందు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం అధ్వర్యంలో 25-06-2023 ఆదివారం జరిగే మెడికల్ క్యాంపును జయప్రదం చేయాల్సిందిగా కన్వీనర్ జె ఎన్ శేషయ్య కోరారు. బిపి, షుగర్, పక్షవాతం, ఫిట్స్, జబ్బులకు ఆదివారం ఉదయం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. మారుతున్న కాలంతో పాటు ప్రజలు వివిధ రోగాల భారీన పడుతున్నారు. ప్రతినెల వందల, వేల రూపాయలు మందుల కొరకు ఖర్చుచేయల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రతిఒక్కరు ఈ మెడికల్ క్యాంపును ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## వైసీపీ అరాచకాలు తాలిబాన్లను మించిపోతున్నాయి

**-బిసిలపై అకృత్యాలు ఆర్ కృష్ణయ్య, ఈశ్వరయ్యలకు కనిపించవా?**

**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల్లో బిసిలపై అకృత్యాలు, అరాచకాలు, దాడులు చేస్తుంటే బిసి నాయకులైన ఆర్ కృష్ణయ్య, ఈశ్వరయ్యలకు కనిపించవా అంటూ రాష్ట్ర బిసి సెల్ టిడిపి అధికార ప్రతినిధి గోవిందనాయుడు డిమాండ్ చేశారు. బిసిలపై ఈప్రభుత్వం 26 మందిని అత్యంత కిరాతకంగా హత్యచేశారని వందలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. రాజకీయ అవకాశాలు బిసిలకు దూరం చేశారని రాజకీయంగా అణగదొక్కారన్నారు. బిసిలకు సంబంధించి రూ.75 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యులుగా ఇచ్చిన మాత్రాన ఏపీలో ఉన్న బిసిలందరు వైయస్‌ఆర్‌సీపీ మద్దతు ఇస్తారనుకోవడం హాస్యాస్పదం అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి బిసిలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఈ పదవులు చేపట్టిన నాయకులంతా ఒకసారి పునరాలోచితం చేయాలని పేర్కొన్నారు. టిడిపి పార్టీని గెలిపించేందుకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఎన్నికల కోసం ఎదురుచుస్తున్నారని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబును కుర్చీలో కూర్చబెట్టెందుకు ప్రజలు తహతహలాడుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సారా తయారికి అడ్డగా మారిన జగనన్న కాలనీ

**నందికొట్కూరు,జూన్ 24,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలు అవి కొంత మందికి అక్రమాలకు అడ్డగా మారింది. జగనన్న పేస్-1 కాలనీలో (కొణిదేల రోడ్డు) ఓ ఇంటి మిద్దెపై భారీగా నాటుసారా తయారు చేస్తున్న స్థావరాలు వెలుగు చూసాయి. శనివారం జగనన్న కాలనీలో సారా తయారు అవుతున్న విషయం పోలీసులకు సమాచారం అందడంతో వారు ఆఇంటిపై దాడి చేసి భారీగా నాటుసారా మరియు బెల్లం ఊటను ధ్వంసం చేసి సామాగ్రిని స్వాధీనం చేసుకొన్నారు. నూతనంగా నిర్మిస్తున్న కాలనీలో పెద్ద ఎత్తున నాటుసారా తయారు చేయడంపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. పోలీసులు ఓ మహిళను అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిసింది.

## మా పొలాన్ని ఆక్రమణకు గురిచేసే వారిపై చర్యలు తీసుకోవాలి

**దేవనకొండ,జూన్ 24,ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనంబర్ 310/1బి,310/2లో ఉన్న 6.64విస్తీర్ణంలో పొలంలో అదే గ్రామానికి చెందిన నూర్జహాన్ 3ఎకరాల పొలాన్ని అక్రమంగా దున్నడం జరిగిందని అదేవిధంగా లక్ష్మి అనే మహిళ ఆమె పొలాన్ని సాగుచేసిన కౌలుదారుడు వన్నూరప్ప సుమారు 1ఎకరా పొలాన్ని అక్రమంగా దున్ని పొలం హద్దుల కంచె స్థంబాలను చెరిపి వేయడం జరిగిందని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెర్నేకల్ గ్రామానికి చెందిన ఉప్పర సరోజమ్మ శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భూపాలుడికి ఫిర్యాదు చేశామన్నారు. అలాగే మండల తహశీల్దార్ వెంకటేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పొలం హద్దులు సర్వేయర్ ద్వారా కొలిపించి హద్దులు చూపించడం జరిగిందని ఈ రిపోర్టు జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. అయితే హద్దులు చెరిపి తమ పొలాన్ని ఆక్రమించే వారిపై రిపోర్టు రూపేన పోలీసులకు నివేదించాలని కోరగా పొలం హద్దుల దగ్గర కాపలా ఉండాలా అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు భాదితురాలు తెలిపారు. తమ పొలాన్ని ఆక్రమణకు గురికాకుండ చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

**ఆళ్లగడ్డ, జూన్ 24, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి అధ్యక్షతన మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌలి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో యువత మాదకద్రవ్యలకు బానిస అవుతున్నారని వాటికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఏవరైనా యువత ఇలాంటి వినియోగిస్తున్నా, లేదా సరఫరా చేస్తున్నా తమ దృష్టికి తీసుకువస్తే తాము వాటిని అరికడతామని ఆమె అన్నారు. అనంతరం డిగ్రీ, ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షురాలు అనంత విజయలక్ష్మీ, అధ్యాపకులు మాధవి, వెంకటేశ్వర్లు, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



**నందవరం, జూన్ 24, ప్రభాతవార్త:** బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్ లో ఎస్ఐ తిమ్మయ్య ఏర్పాటు చేసిన అయా గ్రామాల ముస్లీం మతపెద్దలకు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను నిష్ఠ నియమాలను పాటిస్తు ప్రశాంతకు గ్రామాల్లో ప్రశాంతత వాతావరణానికి భంగం కలుగకుండా జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ చేయవద్దని పశువుల తరలింపు విషయంలో అన్నిరకాల అనుమతులు, నిబంధనలు పాటించాలన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రతినిధులు పోలీసులకు సహకరించాలన్నారు.

## ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

**పగిడ్యాల, జూన్ 24,ప్రభాతవార్త**

జగనన్నకాలనీలో ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలనీ మండల అభివృద్ధి అధికారి బివి. రమణ అన్నారు. శనివారం హౌసింగ్ డే లో భాగంగా పగిడ్యాల జగనన్న కాలనీ సందర్శించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బివి.రమణ మాట్లాడుతూ నిర్మాణాన్ని బట్టి బిల్లులు మంజూరు చేస్తారు కావున సత్వరమే పూర్తిచేయాలనీ లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డి గారి రమాదేవి, తహాశీల్దార్ భారతి, మండల విద్యాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు, రెవెన్యూఅధికారి నాగన్న, పంచాయతీ కార్యదర్శి మంజుల, అర్‌డబ్ల్యూఎస్ ఎఈ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షపై వార్డు వాలంటీర్లు ఇంటింటి సర్వే

**పగిడ్యాల, జూన్ 24,ప్రభాతవార్త**

రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన తదువుగా పగిడ్యాల మండలంలో శనివారం జగనన్న సురక్ష వాలంటీర్లు ఇంటింటి సర్వేకు శ్రీకారం చుట్టారు. నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1, గ్రామ సచివాలయం -2, కొత్త ముచ్చుమర్రి గ్రామ సచివాలయం, పాత ముచ్చుమర్రి సచివాలయం, పగిడ్యాల గ్రామ సచివాలయం -1, పగిడ్యాల గ్రామ సచివాలయం -2, పగిడ్యాల గ్రామ సచివాలయం -3,(సంకిరేణిపల్లె ), లక్ష్మాపురం గ్రామ సచివాలయం -1, లక్ష్మాపురం గ్రామ సచివాలయం -2. (ప్రాతకోట), లక్ష్మాపురం గ్రామ సచివాలయం -3 (గణపురం)లో గ్రామవార్డు వాలంటీర్లు ఇంటింటి సర్వేనిర్వహించి బయోమెట్రిక్ వేయిస్తున్నారు. ఇంటింటి సర్వేకార్యక్రమాన్ని తహాశీల్ధార్ భారతి, మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విద్యాశాఖాధికారి సుభాన్, ఎపిఎం శ్రీనివాసులు పర్వేక్షించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ రాష్ట్రకార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 2న సంతానలేమి వారికి ఉచిత వైద్యం

**- అవోపా ఆధ్వర్యంలో చేపట్టే వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**ఆదోనిలీగల్, జూన్24, ప్రభాతవార్త ;** స్థానిక వాసవీ కళ్యాణ మందిరంలో ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, అవోపా మరియు మహిళా విభాగ్ ఆధ్వర్యంలో జూలై 2వ తేదీన సంతానం లేనివారికి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఎన్ఆర్ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు నాగేష్‌కాకుబాల్ తెలిపారు. స్థానిక ఎస్‌కేడీ కాలనీలోని వైట్‌హౌస్‌లో కరపత్రాలను విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. సమాజసేవ చేయాలనే సంకల్పంతో గతంలో రెండు ఉచిత కంటి వైద్యశిబిరాలు నిర్వహించి 253 మందికి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. ఈ వైద్యశిబిరంలో రక్త పరీక్షలు, అర్హులైన వారికి వీర్య పరీక్షలు (సెమిన్ ఎనాలిసిస్), ఐయూఐ టెస్ట్, ఐవీఎఫ్ కన్సల్టేషన్ పరీక్షలు ఉచితంగా కర్నూలులోని ప్రైమ్ ప్లస్ ఫెర్టిలిటీ సెంటర్‌లో ఉచితంగా అవోపా వారి సిఫార్సుతో చేస్తామని చెప్పారు. ప్రతి జంటకు రూ.25 వేలు విలువ చేసే వైద్యాన్ని తానే భరిస్తానని చెప్పారు. ఇందుకోసం ప్రజల్లో ఈ వైద్యశిబిరంపై అవగాహన కల్పించేందుకు గ్రామాలు, పట్టణాల్లో దాదాపు 5 వేల కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. సంతానం లేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంతానం లేని వారు కేవలం మందికి మాత్రమే ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అటువంటి వారు వెంటనే 8977778184, 9550444641 నంబర్‌లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో అవోపా అధ్యక్షులు శ్రీనాథ్‌గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్, సభ్యులు రంగనాయకులు, మహిళా విభాగసభ్యులు సంగీత, మమతశ్రీ, హిమబిందు, గీత పాల్గొన్నారు.

## బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకుందాం

**కౌతాళం, జూన్24, ప్రభాతవార్త ;** మత సామరస్యాలకు అతీతంగా బక్రీద్ పండగను జరుపుకుందామని కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో పీస్ (శాంతి) కమిటీ సమావేశం నిర్వహించారు. జూన్ 29వ తేదీన బక్రీద్ పండగ సందర్భంగా హిందూ, ముస్లీం మతపెద్దల మరియు అధికారుల ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యాలకు అతీతంగా బక్రీద్ పండగ నిర్వహించుకుందామన్నారు. సోదరభావంతో మరియు ఐక్యతతో పండగను నిర్వహించుకోవాలని మతపెద్దలకు సూచించారు. అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీ సబ్‌కలెక్టర్ రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండగను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, డిప్యూటీ తహసీల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజుల వ్యవధిలోనే సిసి రోడ్డు నిర్మాణం

**-సర్పంచ్ మేర్వ నరసింహారెడ్డి**

**శిరివెళ్ల, జూన్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కామినేనిపల్లె గ్రామంలో భూమిపూజ చేసిన 48 గంటల్లోనే సిసి రోడ్డు నిర్మాణాలను సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి పూర్తిచేయించారు. ఎస్సీ కాలనీ, దేవాలయం వద్ద రెండు ఏరియాల్లో నిర్మించినటువంటి రహదారి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తిచేసి గ్రామ ప్రజల నుంచి మన్ననలు పొందారు. ఎస్సీ కాలనీలో దేవాలయం వద్ద రూ.5 లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు నిర్మాణం వల్ల గ్రామంలో మౌలిక వసతుల సదుపాయాల్లో కామినేనిపల్లె గ్రామం ప్రగతిపథంలో కొనసాగుతుందని సచివాలయ సెక్రెటరీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు.నిధులు సకాలంలో అందకపోయినా సొంత నిధులు ఖర్చుచేసి ప్రజలకు అంకితం చేయడంలో మేర్వ చిన్ననరసింహారెడ్డి వెనకడుగు వేయడం లేదని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నీటి సమస్యను పరిష్కరించాలని వినతి

**కౌతాళం, జూన్24, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించి, నీటిని ఫిల్టర్ చేసి సరఫరా చేయాలని బీజేపీ మండల నాయకులు నభి కోరారు. ఈ మేరకు శనివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అంబ్రేష్, సర్పంచ్ పాల్ దినకర్‌కు బీజేపీ మండల నాయకులు నభి తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నభి మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకులో మోటార్లు కాలిపోవడం, ఎస్ఎస్ ట్యాంకు నుంచి వచ్చే పైపుల కేపజీలు, పైపులు పగిలిపోవడంతో నీటి వృథా జరుగుతుందన్నారు. 4వ వార్డులో 15 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు. నీటి సమస్యతో ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**దేవనకొండ,జూన్ 24,ప్రభాతవార్త :** ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మనోజ్‌కుమార్,మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు,భాస్కర్‌లు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా సమితి పిలుపుమేరకు ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీఠ వేస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నట్లు చెప్పినప్పటికీ ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో విఫలం చెందిందని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడ కూడా జీఓ నం.1ని అమలు చేయడం లేదన్నారు. అలాగే ఫీజురెగ్యులేషన్ కమిటీకి విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తూ పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందనంత దూరం చేస్తున్నారని మండిపడ్డారు. అధిక ఫీజులను అరికట్టేందుకు ప్రైవేటు విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఫీజుల పట్టికను ఏ ఒక్క ప్రైవేటు యాజమాన్యం నోటీసు బోర్డులో పెట్టడం లేదన్నారు. కావున ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అధిక ఫీజులను అరికట్టి ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విజయ్,నరేష్,రాఘవ,సురేంద్ర,స్వామి,నబీరసూల్ తదితరులున్నారు.

## ప్రజలకు మేలు చేయడమే లక్ష్యం..!



- ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడుగుతున్న తొలి ప్రభుత్వమిదే..
- అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందలేదన్న పరిస్థితి ఉండకూడదు
- అందుకే జల్లెడపట్టి మరి అర్హులను గుర్తించి లబ్ది చేకూరుస్తున్నాం..
- నాడు ఏ పని కావాలన్నా లంచాల అవినీతి వాళ్ల చుట్టూ ప్రదక్షిణలు
- జగనన్న సురక్షను విజయవంతం చేయండి
- సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు

**తుగ్గలి,జూన్ 24,ప్రభాతవార్త** పేదలకు మేలు చేయడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడుగుతున్న తొలి ప్రభుత్వమిదేనని సచివాలయ మండల కన్వీనర్ శభాష్‌పురం హనుమంతు అన్నారు. శనివారం మండల పరిధిలోని రాంకొండ సచివాలయంలో సచివాలయ సిబ్బందికి,వాలంటరీలకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం చాలా ముఖ్యమని అధికారులందరు భాద్యతతో పనిచేయాలన్నారు. పేదలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టడం జరుగుతుందన్నారు. దేశచరిత్రలో ప్రతి ఇంటికి వెళ్లి ఏమైనా సమస్యలున్నాయా అని అడుగుతున్న తొలి ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. పేదల పట్ల ఇంత ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం..ఇంతగా మమకారం చూపిస్తున్న ప్రభుత్వం..బహుశా ఎక్కడా ఉండకపోవచ్చునని అన్నారు. అర్హతే ప్రమాణికంగా కులం,మతం పార్టీ చూడకుండ రాజకీయాలకు తావేలేకుండ ఎక్కడా ఒకరూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండ వివక్షతకు తావు ఇవ్వకుండ పారదర్శకంగా సేవలందించడం అది వైసిపి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. నాడే ఏ పని కావాలన్నా లంచాలు,అవినీతి వాళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారన్నారు. అర్హులై ఏఒక్కరు కూడా పలానా సేవలు..పలానా పథకం లబ్ది అందలేదని చెప్పే అవకాశం ఉండకూడదని ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటరీలు, ప్రజాప్రతినిధులు,గృహసారథులు మనందరి ప్రభుత్వాన్ని అభిమానించే ఉత్సాహవంతులందరు నేరుగా పేద లబ్దిదారుల వద్దకు వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను మూసుకుని తెలుసుకుని పరిష్కరించాల్సి ఒదేనని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిఘటించారన్నారు. తద్వారా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని భాద్యతగా పనిచేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి,వైసిపి నాయకులు మధు,సచివాలయ కోఆర్డినేటర్ రాజు,కడమకుంట్ల గ్రామ పంచాయతీ సచివాలయ కన్వీనర్ హనుమంతురెడ్డి,చాణిక్య,పంచాయతీ సెక్రటరీ దేవేంద్ర,సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**హొళగుంద,జూన్ 24,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ సిహెచ్ నాగరాజు,దళిత సమాఖ్య మండల అధ్యక్షులు నల్ల మల్లేష్‌లు అన్నారు. శనివారం హొళగుందలో సివిల్ రైట్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,తహశీల్దార్ హుసేన్‌సాబ్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై గ్రామప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు విన్నవించినట్లు తెలిపారు. ప్రతి నెల చివరిరోజు పౌరహక్కుల దినోత్సవం జరుపుకోవడం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు వారిని చైతన్య పరిచినట్లు అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అక్కడక్కడ ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విషయాలకు ఘర్షణలకు దిగకుండ ఉండాలంటే జీఓ,ఎంఎస్ నం.128 అంటరానితనం,అస్పృశ్యత,అత్యాచారాలపై పూర్తిగా అవగాహన కల్పించాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటినుండైనా ప్రతినెల చివరిరోజు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు,ముగ్గు గోవిందు తదితరులున్నారు.

## ధూపదీప నైవేద్యాలకు నిధులు మంజూరు

**ఆళ్లగడ్డ, జూన్ 24, ప్రభాతవార్త:** దేవాలయాల అభివృద్ధి కొరకు జగనన్న ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూలు అన్నారు. పోతులూర వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలకు ధూప దీప నైవేద్యాలకు రూ.5 వేలు మంజూరు చేసిన వైకాపా ప్రభుత్వానికి విశ్వ బ్రహ్మణులు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా శనివారం పట్టణంలోని కాళిమాత ఆలయ అవరణలోఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ నాయబ్ రసూల్, విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ కర్నూలు జిల్లా డైరెక్టరు వరలక్ష్మీలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా కాళిమాత అలయ కమిటీ అధ్యక్షులు దురగడ్డ రవీంద్రాచారి ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2043 పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద నెలకు రూ.5 వేలు మంజూరు చేశారన్నారు. దేవాలయాల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి విశ్వబ్రహ్మణులు పాలాభివషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ అచారి, కౌన్సిలర్ రత్నార్, విశ్వబ్రహ్మణులు పాల్గొన్నారు.

## ప్రజో సమస్యలు వెంటనే పరిష్కారించాలి



**వెలుగోడు,జూన్ 24,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగన్ సురక్ష కార్యక్రమం దా ్వరా ప్రజా సమస్యలను వెంటనే పరిషా ్కరించాలని నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ కారా ్యలయంలో ఆయన మాట్లాడుతు ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిశీలించి వాటిని సంభంధిత అధికారుల ద్వారా పరిష్కారించాలన్నారు. అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమమే శరణ్యం

**-నేటి ఫ్యాప్టో సమావేశానికి తరలిరండి**

**నంద్యాల హాస్పటల్, జూన్ 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత దోరణి విడనాడాలని, నాడు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలు వెంటనే అమలు చేయాలని సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యమని ఫా ్యప్టో నాయకులు మాధవస్వామి, సుబ్బన్నలు పేర్కొన్నారు. శనివారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఫ్యాప్టో నిరసన కార్యక్రమంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన విద్యాసదస్సులో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. జీఓ నం.117ను రద్దుచేసి విద్యావ్యవస్థను కాపాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు రామచంద్రారెడ్డి, దస్తగిరి, గోపాలకృష్ణ, లక్ష్మణ్‌నాయక్, జాకీర్ వుసేన్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయండి

**-ఎస్టీయు రాష్ట్ర మాజీ కార్యదర్శి**

**కోవెలకుంట్ల, జూన్ 24, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అధ్వర్యంలో నేడు కర్నూలు జడ్పీ మీటింగ్ హాల్‌లో జరిగే ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు ఎస్టీయు రా ష్ట్ర మాజీ అదనపు కార్యదర్శి జివిఎస్ ప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బాలికోన్నత పాఠశాలలో తాలూక కన్వీనర్ డి శ్రీనివాసులు అధ్యక్షతన సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరీని నిరోధించాలని, పాఠశాల వ్యవస్థనుచినా ్నభిన్నం చేస్తున్న జిఓనం.117ను రద్దుచేయాలని బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పిఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని చట్టబద్ధమైన 12వ పిఆర్సీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసి అవుట్‌సోర్సి ంగ్ ఉద్యోగుల వేతనాలు 11 పిఆర్సీకి అనుగుణంగా పెంచాలని ఈసదస్సులో తీర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంవి సుబ్బారెడ్డి, విజేయుడు, ధరణిదేవి, అరుణకుమారి, కృష్ణవేణి, విజయలక్ష్మీ, ఇందుమతి, వందన, నాగలక్ష్మీ, రమాదేవి, శేషలక్ష్మీ, హేమలత, వహిదా తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న కోవెలకుంట్ల డిపో కండక్టరు

**కోవెలకుంట్ల, జూన్ 24, ప్రభాతవార్త:** ఓ మహిళ కోవెలకుంట్ల నుంచి కర్నూలుకు వెళ్తు హ్యాండ్ బ్యాగ్‌ను బస్సులోనే మరిచిపోయి దిగిపోయారు. గమనించిన కండక్టరు డిపో మేనేజరుకు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. వివరాల మేరకు సుభాషిని అనే ప్రయాణికురాలు కోవెలకుంట్ల నుంచి బనగానపల్లెకు టిక్కెట్‌నం.048365 మేరకు ప్రయాణించి బనగానపల్లెలో దిగిపోయారు. దానం అనే కండక్టరు బస్సులో మరిచిపోయిన పర్సు,హ్యాండ్‌బ్యాగును కోవెలకుంట్ల డిపో మేనేజర్ సమక్షంలో ప్రయాణికురాలు సుభాషినికి అందజేశారు. పర్సులో సెల్‌ఫోన్, చార్జర్, నగదు రూ.2800, ఎటిఎం కార్డులున్నాయి. ఆ పర్సును జాగ్రత్త చేసి ఇచ్చిన సర్వీసు కండక్టరు జి దానం (ఈ406729)ను డిపో మేనేజర్ అభినందించడం జరిగింది.

## కరెంటు స్మార్ట్ మీటర్ల పన్నుల దందా మొదలు

**ఆలూరు, జూన్ 24, ప్రభాతవార్త :** కరెంటు స్మార్ట్ మీటర్ల పన్నుల దందా మొదలైందని బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గ అధ్యక్షులు రామలింగయ్య అనా ్నరు. శనివారం ఆయన మాట్లాడుతూ దేశంలో రెండోసారి ప్రభుత్వ పరిపాలన ప్రారంభించిన కేంద్రప్రభుత్వం ఇదివరకే ఎన్నో చట్టాలు ప్రజలను దోచుకోవడానికి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగానే కరెంటు స్మార్ట్ మీటర్ల ద్వారా దేశంలో ఉన్న రైతులను దోపిడి చేయడానికి మొదలుపెట్టినటువంటి ఈ చట్టం ద్వారా కేంద్రం ప్రజలపై మోయలేని పన్ను భారం మోపడానికి సిద్దమవుతుందన్నారు. ప్రజలను వంచించడానికి పన్నాగం వేస్తున్న కేంద్రప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పాలన్నారు. ప్రతిఒక్కరు ఈ స్మార్ట్ మీటర్ల కోసం ధర్నాలు, నిరసనలు చేయడం కన్నా ఓటు ద్వారా బుద్ది చెప్పడం ఎంతో శ్రేయస్కరమన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్24, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు కె.పరిమళ మరియు వారి బృందం శ్రీకాకుళం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములోగణేశస్తుతి, నర్తన గణపతి, కాలభైరవాష్టకం తదితర గీతాలకు కె.పరిమళ, జె.శ్రీజ, శ్రీహ, కె.జయహర్ష తదితరులు నృత్యప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలి

**హొళగుంద, జూన్ 24, ప్రభాతవార్త :** ఫీజు రెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఫీజురెగ్యులేషన్ కమిటీని పటిష్టంగా అమలు చేయాలని ఎంఈఓ ఈరన్నకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా శ్రీరంగ మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్, మండల అధ్యక్షుడు కాకి గాదిలింగ, మండల సహాయ కార్యదర్శి రాజేష్‌లు పాల్గొన్నారు.

## శ్రీసబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్24, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది. ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహరాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## అక్రమ మద్యంపై ఉక్కుపాదం

**చెట్నహళ్ళి(మంత్రాలయం), జూన్ 24, ప్రభాతవార్త:** మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరధిలోని గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ వేణుగోపాల్‌రాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్బగా ఎస్ఐ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. సమాజంలోని మహిళల పట్ల గౌరవంగా మెలగాలన్నారు. గొడవలు, ఘర ్షణలకు వెళ్ళకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప నాయకులు నాగేంద్ర, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో 16వ విడత సామాజికతనిఖీ బహిరంగ సమావేశం

**--సామాజిక తనిఖీలో రూ.31,845లు రికవరీ, రూ.45,500లు పెనాల్టీ ...**

**వెల్దుర్తి, జూన్24, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో శనివారం 16వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం ఎంపిడిఓ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. వెల్దుర్తి మండలంలోని 23 గ్రామపంచాయతీలలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 1.4.2022 నుంచి 31.3.2023వరకు దాదాపు రూ.15.80కోట్ల రుపాయల విలువతో జరిగిన పనులకు సంబంధించి ఈనెల 12 నుంచి 22వ తేది వరకు సామాజికతనిఖీ బృందం గ్రామాలలో విచారణ చేపట్టి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తిలో జరిగిన బహిరంగ సమావేశంలో జిల్లా అధికారులు హాజరయ్యారు. డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి (డివిఓ) సిద్దలింగమూర్తి, అంబుడ్స్‌మెన్ అధికారులు సురేష్, తిరుమలగిరి, జడ్పీటిసీ దాదిపోగు సుంకన్న, గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్‌లు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల వారీగా జరిగిన బహిరంగ సమావేశంలో డిఆర్‌పిలు వివరాలు చదువగా వాటిలో 13 గ్రామపంచాయతీలలో రూ.31,845 రుపాయలను రికవరీ చేశారు. మండలంలోని 11 గ్రామాలలో రూ.45,500 రుపాయలను పెనాల్టీ ద్వార కట్టించారు. ఇక సరిదిద్దుకోవడానికి 15 రోజుల్లో రూ.1,58,871 రుపాయలు తేల్చారు. ఈ సందర్బంగా ఉపాధి అధికారులు, సిబ్బందిపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి (డివిఓ) సిద్ధలింగమూర్తి, అంబుడ్స్‌మెన్ అధికారులు చంద్రశేఖర్, మధుసూధన్, ఎంపిడిఓ శ్రీనివాసరావు, మండల జడ్పీటిసీ సభ్యులు దాదిపోగు సుంకన్న, వెల్దుర్తి గ్రామసర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, ఏపిడి లక్ష్మన్న, పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి, ఏపిఓ రాజునాయక్, సర్పంచ్‌లు, ఎస్ఆర్‌పిలు మల్లికార్జున, తిరుమలేష్, డిఆర్‌పిలు, టిఏలు, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ రహిత సమాజం ఖిద్మత్ సొసైటీ ధ్యేయం

**బనగానపల్లె, జూన్24, ప్రభాతవార్త:** వడ్డీరహిత సమాజం ఖిద్మత్ సొసైటీ ధ్యేయమని ఖిద్మత్ సొసైటీ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షులు ఇర్ఫాన్ అంజాద్‌ఖాన్ అన్నారు. శనివారం ఖిద్మత్ సొసైటీ సభ్యులు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లెలో ఖిద్మత్ సొసైటీ స్థాపించబడిన అతికొద్ది కాలంలోనే అభివృద్ధి పథంలో సాగిపోతుందన్నారు. నేటికి బనగానపల్లె ఖిద్మత్ సొసైటీ 210 మందికి కోటి రూపాయల పదిలక్షలు వడ్డీ రహిత రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఖిద్మత్ సొసైటీలో 710 మంది సభ్యులుగా ఉన్నారని, చిన్న వ్యాపారులు వడ్డీల ఊబిలో నుండి బయటపడాలని ఇర్ఫాన్ అంజాద్‌ఖాన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖిద్మత్ మేనేజర్ జి.మున్నా, అకౌంటెంట్ ఖాసీం, ఫీల్డ్ క్యాషియర్స్ అజరుద్దీన్, ఖాదర్‌బాషా, బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు గౌస్, నిజాం, షబ్బీర్, కరిముల్లా, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒకరూ గృహాలను నిర్మించుకోవాలి

**కాచాపురం(మంత్రాలయం), జూన్ 24, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను ప్రతిఒక్క లబ్దిదారుడు తప్పకుండా నిర్మించుకోవాలని హౌసింగ్ శాఖ ప్రత్యేకాధికారి నారాయణమూర్తి అన్నారు. శనివారం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో జాతీయ గృహ నిర్మాణ దినోత ్సవం అదేవిధంగా ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన(పిఎంఈవై) పథకం ప్రారంభించి ఎనిమిది సంవత ్సరాలు పూర్తి అయిన సందర్భంగా గ్రామంలోని గృహ నిర్మాణ లబ్దిదారులకు హౌసింగ్ డిఈ లాల్‌కృష ్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ దిగువ మధ్యతరగతి కుటుంబాలకు గృహ నిర్మాణాలను చేపట్టాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఓ మణిమంజరి, ఈఓఆర్డి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## '26నుండి కొలిమిగుండ్ల మండలంలో ఎమ్మెల్యే పర్యటన'

**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో ఈనెల 26వ తేదీ నుండి 28వరకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వరుస పర్యటనలు నిర్వహిస్తారని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ 26న కోటపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని పాల్గొంటారని అన్నారు. అనంతరం 27న కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల, లక్ష్ముంపల్లి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. మండల అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వైసీపీ శ్రేణులు, గ్రామ వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరోవైపు 28న మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసభకు నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పాల్గొంటారని అంబటి గుర్విరెడ్డి వివరించారు.

## ట్రూఆఫ్ చార్జీలతో ప్రజలను దోచుకుంటున్న ప్రభుత్వం

**పత్తికొండ, జూన్ 24, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ట్రూఆఫ్ చార్జీలతో ప్రజలను దోచుకుంటుందని సిపిఐ మండల కార్యదర్శి డి రాజాసాహెబ్ మండిపడ్డారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. వినియోగించిన విద్యుత్ బిల్లులే కాకుండ ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీలు, ట్రూఆఫ్ చార్జీల పేరిట ప్రభుత్వం అధిక వసూళ్లకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పుల కోసం కేంద్రం చెప్పినట్లు జగన్ ప్రభుత్వం తలాడిస్తూ వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తున్నారని ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించి కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్లు దోచి పెట్టేందుకు జగన్ ప్రభుత్వం సన్నద్దం కావడం దారుణమన్నారు. ట్రూఆఫ్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని ఈ దోపిడిని అరికట్టేందుకు మరో విద్యుత్ పోరాటానికి సమాయాత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్ణ కార్యదర్శి రామాంజనేయులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం రంగన్నలు పాల్గొనా ్నరు.

## 'ఉపాధి పనుల్లో అక్రమాలు అరికట్టాలి- దావీదు'

**కొలిమిగుండ్ల, జూన్ 22, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దావీదు విమర్శించారు. శనివారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలో ఆయన మాట్లాడుతూ ఉపాధి కూళీలు పనులకు వెళ్లక పోయినా నీకు సగం నాకు సగం అన్న రీతిలో ఒప్పదం చేసుకొని ఉపాధి సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. దీంతో నిజమైన కూళీలకు గిట్టుబాటు కూళీ అందక అన్యాయం జరుగుతోందని పెర్కొన్నారు. మండల స్థాయి అధికారుల అండతో అనేక గ్రామాల్లో ఉపాధి పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని దావీదు విజ్ఞప్తి చేశారు. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



**ఆస్పరి, జూన్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తురువగల్లు గ్రామంలో గత ఆరు సంవత్సరాలుగా ఎలిమెంటరీ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాముడు, రమణలు బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఉపాధ్యాయులకు శనివారం మండల పరిధిలోని తురువగల్లు గ్రామంలో ఎంపిటిసి నరసన్న, టిఎన్ఎస్ఎఫ్ ఆలూరు తాలుక అధ్యక్షులు సిద్దు, బోయ హనుమేష్‌ల ఆద్వర్యంలో శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా గ్రామ విద్యార్థులకు ఉపాధ్యాయులు చాలా చక్కగా చదువు నేర్పించడం జరిగిందన్నారు. స్కూలుకు ఎటువంటి అవసరాలు ఉన్నా ఏదైనా సమస్య వచ్చినా గ్రామ పెద్దలు, యువకులతో మాట్లాడి పరిష్కరించుకునేవారన్నారు. మా గ్రామంలో ఎంతోమంది విద్యార్థులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు మా గ్రామం విడిచి వెళ్లిపోతుంటే చాలా బాధగా ఉందని తెలిపారు. గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు, బాలకృష్ణ, తలారి శ్రీనివాసులు, ఓబులేష్, భాష, గ్రామపెద్దలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టంను పగడ్భందీగా అమలు చేయాలి



**గోనెగండ్ల జూన్ 24 ప్రభాతవార్త :** ప్రవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ పట్టంను ప్రభుత్వం పగడ్బందీగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలుక అధ్యక్షుడు మునిస్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎంఈవో కార్యాలయం ఎదుట అరగంట పాటు ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఫీజులు తెలిపె పట్టికను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఆ యాజమాన్యం అధిక ఫీజులను వసూళ్ల చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రవేట్ విద్యాసంస్థలలో జీవో నెం 1ని ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. అధిక ఫీజుల వసూళ్ల చేస్తు పేద మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి ఫీజుల నియంత్రణ చట్టంను అమలు చేసి ఫీజు బోర్డును ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. అనంతరం సీఆర్‌పీఎస్ పుల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు

**బనగానపల్లెరూరల్, జూన్24, ప్రభాతవార్త:** ఇటీవలే బనగానపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన సీఐ తిమ్మారెడ్డిని బనగానపల్లె మండల ఏపీయుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. నంద్యాల జిల్లా ఏపీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షులు సాధనగిరి రామదాసురెడ్డి(వార్త పీసీఇన్‌చార్జ్) నేతృత్వంలో కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్‌లు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ తిమ్మారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణలో జర్నలిస్ట్‌ల సహకారం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఉప్పు రాజశేఖర్(వెటరన్)మదన్‌మోహన్(మదన్‌న్యూస్‌ఛానల్), ఏపీయుడబ్ల్యూజే నంద్యాల జిల్లా ఎల క్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మదార్(99టీవీ), గుండం హరికృష్ణారెడ్డి(విశాలాంధ్ర), నాగేంద్రప్రసాద (అంకురం), జి.వి.సుబ్బయ్య(వార్తరూరల్), సయ్యద్ బాషా(బిగ్‌టీవీ), పల్లెవెలుగు బాషా(తెలుగుప్రభ), జొన్నల కిరణ్‌కుమార్(స్మరణ), అల్లబకాష్(నవభారత్), సాగర్(స్వాతికిరణం) తదితరులు పాల్గొన్నారు.

## సంతలో ఆవులు విక్రయం చేయకూడదు

**పత్తికొండ, జూన్24, ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఉన్న రైతులు, ప్రజలు పత్తికొండ మార్కెట్‌యార్డులో సోమవారం జరిగే పశువుల సంతలో ఆవులు విక్రయాలు చేయకూడదని మార్కెట్‌యార్డు కార్యదర్శి రామదుర్గం కార్లెస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ కమిషనర్ ఆదేశాల మేరకు మార్కెట్‌లో రైతులు, ప్రజలు, వ్యాపారస్తులు ఆవులను విక్రయాలు చేయకూడదని ఆదేశాలు ఇచ్చారాన్నారు. ఈ మేరకు మార్కెకు ఆవులను తీసుకురావద్దని పట్టణంలో, గ్రామాలల్లో ఆటోల్లో ప్రచారం నిర్వహించామన్నారు. రైతులు, వ్యాపారస్తులు ఈ విషయాన్ని గమనించి విక్రయాలు, కొనుగోలు కోసం ఆవులను మార్కెట్‌కు తీసుకువద్దని ఆయన తెలియజేశారు.

## బక్రీద్‌లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

**గోనెగండ్ల జూన్ 24 ప్రభాతవార్త :** బక్రీద్ పండుగను ముస్లీంలు మత సామరస్యంతో ప్రశాంతంగా జరుపుకోవాలని అలా కాకుండా మత ద్వేశాలను రెచ్చకొట్టేవిధంగా అల్లరి మూకలు అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ తిమ్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణం నందు మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాటా ్లడుతూ ఈనెల 29న బక్రీద్‌ను ముస్లీంలు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాద్యమాలలో కుల, మతాలను రెచ్చగొట్టె సమాచారం పంపరాదని అలా పంపిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని మతాల వారు సహకరించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాల ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**పత్తికొండ, జూన్24, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ మనోజ్‌రెడ్డి, ఎంపిడివో కవిత, డిప్యూటీ తహసీల్దార్ విష్ణుప్రసాద్‌లు ప్రజలకు సూచించారు. శనివారం వారు హోసూరు గ్రామంలో పర ్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ప్రజలందరికి అందే విధంగా చూడాలని వలంటీర్లకు వారు సూచించారు. ఏవైనా కారణాలతో పథకాలు అందని వారికి పథకాలు అందేలా చూడాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈనెల 30వ తేదిలోపు అర్హులై ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోని టోకెన్ నంబర్ తీసుకుని మీ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మునిస్వామి, దస్తగిరి, వీఆర్వోలు, గ్రామ సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ

**అవుకు, జూన్24, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో శనివారం వ్యవసాయ సహాయకులు స్టీఫెన్ రైతుల పంట పొలాల్లో మట్టి నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయకులు స్టీఫెన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా మట్టినమూనా పరీక్షలు చేస్తుందని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగా రైతుభరోసా కేంద్ర సిబ ్బంది పంట పొలాల నుండి మట్టినమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులతోపాటు రైతులు పాల్గొన్నారు.



## ఎంఈవోలకు సన్మానం

**చాగలమర్రి, జూన్24, ప్రభాతవార్త:** మండలంలో ఇన్‌చార్జ్ ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న అనురాధ కొత్తగా ఎంఈవో-2గా నియమితులైన న్యాంతుల్లాకు మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు. స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద శనివారం ఇన్‌చార్జ్ ఎంఈవో విధులు నిర్వహిస్తున్న అనురాధ పూర్తి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రెండవ ఎంఈవోగా నియమితులైన న్యాంతుల్లా ఇద్దరిని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంఈవోలుగా నియమితులైన ఇద్దరు పూర్తిస్థాయిలో బాధ్యతతో విధులు నిర్వహిస్తారని మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ శివశంకర్, ఆర్థిక కార్యదర్శి సుబ్బారావు, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు నారాయణరెడ్డి, శేషాద్రి, నరసింహులు, రాజశేఖర్‌రెడ్డి, సురేశప్ప, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, మస్తాన్ బాషా, సుజీవ్, నిరంజన్, మహబూబ్ ఉసేన్, సుబ్బారెడ్డి, ఎన్.ప్రసాద్, గౌస్ అహమ్మద్, ఇబ్రహీం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో కార్యాచరణను విజయవంతం చేయండి

**చాగలమర్రి, జూన్24, ప్రభాతవార్త:** ఫ్యాప్టో కార్యాచరణను విజయవంతం చేయాలని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్, ప్రసాద్, ఆర్థిక సుబ్బరావులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద కార్యాచరణ పత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వారం లోపు సీపీఎస్ రద్దు చేస్తామని, సకాలంలో డీఏలు, మెరుగైన పీఆర్సీ వచ్చి, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చెప్పి వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాని వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ జీవో ఎంఎస్ నంబర్ 17ను రద్దు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, పీఆర్సీ, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూన్ 1 నుండి వివిధ స్థాయిలో కార్యాచరణ ద్వారా సెప్టెంబర్ 1 వరకు వివిధ రకాల నిరసన వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, శేషాద్రి, నరసింహులు, రాజశేఖర్‌రెడ్డి, సురేశప్ప, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, మస్తాన్ బాషా, సుజీవ్, నిరంజన్, మహబూబ్ ఉసేన్, సుబ్బారెడ్డి, ఎన్.వరప్రసాద్, గౌస్‌మొహిద్దీన్, ఇబ్రహీం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలకే ఉద్యోగికి గుర్తింపు

**చాగలమర్రి, జూన్24, ప్రభాతవార్త:** చేసిన సేవలకే ఉద్యోగులకు గుర్తింపు తీసుకువస్తాయని ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బదిలీ పై వెళ్లిన ఉద్యోగులకు, బదిలీ మీద వచ్చిన ఉద్యోగులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బదిలీ పై వెళ్లి ఈవోఆర్డీ నాగేంద్రయ్య, ఏవో చంద్రశేఖర్, టైపిస్ట్ సమతలను ఎంపిపి వీరభద్రుడు, వైస్ ఎంపిపి ముల్లా రఫిల ఆధ్వర్యంలో శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందించారు. అలాగే స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ పై వచ్చిన ఎంపిడివో మహబూబ్ దౌలా, ఏవో భరణికుమారి, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్‌లను ఈవోఆర్డీగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు చేపట్టిన సుదర్శన్‌రావులను శాలువలు, పూలమాలతో సత్కరించారు. బదిలీ పై వెళ్లిన అధికారుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈ కొండారెడ్డి, సర్పంచ్‌లు శివమ్మ, బాలీశ్వరరెడ్డి, కలుగొట్లపల్లె సర్పంచ్ ఈదుల దస్తగిరిరెడ్డి, బంగారు షరీఫ్, మెట్ల మహేశ్వరి, గోవిందయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారానికి



## పాల్పడిన పరిపూర్ణానందస్వామిని శిక్షించాలి

**ఆదోనిలీగల్, జూన్24, ప్రభాతవార్త ;** జ్ఞానానందాశ్రమంలో రెండేళ్లుగా బాలికపై అత్యాచారానికి ఒడిగడుతూ, చిత్రహింసలకు గురిచేస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు పరిపూర్ణానందస్వామిని కఠినంగా శిక్షించాలని పీడీఎస్ఓ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ నాయకులు అశోక్, నాయకురాలు మేఘన, నికిత, కృష్ణవేణి మాట్లాడుతూ 15 సంవత్సరాల వయస్సు గల బాలికను రెండేళ్లుగా గదిలో బంధించి, గొలుసులతో కట్టి, రోజూ గంజి అన్నం పెడుతూ, కాల కృత్యాలకు కూడా బయటకు పోకుండా గదిలో నిర ్బంధించి రాత్రివేళల్లో లైంగికంగా వేధిస్తున్న పరిపూర్ణానంద స్వామికి వెంటనే కఠిన శిక్షలు విధించాలన్నారు. అలాగే అన్ని ఆశ్రమాల్లో జరుగుతున్న ఆకృత్యాలపై కమిషన్ల (కమిటీని) వేసి ప్రభుత్వ దర్యాప్తు చేపట్టాలన్నారు. దేశంలో బాలికలపై, మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరాజు, మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులందరూ లబ్ధి పొందేలా చూడాలి ; ఎంపీడీఓ

**- సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు సహకరించాలి**

**కౌతాళం, జూన్24, ప్రభాతవార్త ;** జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి పొందేలా చూడాలని, ప్రజలకు రక్షణగా ఉండాలని ప్రతి ఉద్యోగి ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీఓ సుబ్బరాజు, స్పెషల్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ పేర్కొన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అమరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారి అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఏవైనా సమస్యలు ఉంటే జగనన్న సురక్షలో చెప్పుకోవాలని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. జగనన్న సురక్షలో 9 సమస్యలపై పరిష్కరిస్తామన్నరు. అందులో భాగంగా ఆధార్‌కార్డు 12 సంవత్సరాల దాటిన వారు అప్‌డేట్ చేసుకోవాలని, వాటిలో పేర్లు మార్చుకోవాల్సిందిగా కోరారు. రెవెన్యూ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించడానికి కృషి చేస్తామన్నరు. అర్హులైన వారు పంట నమోదు చేసుకొని, ఆర్‌బీకేలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు తీసుకునేలా సహకరించాలని, ప్రజలకు

## యువకుడు ఆత్మహత్య



**అవుకు, జూన్ 24, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని జునుంతల గ్రామానికి చెందిన శిరోళ్ల వెంకటశ్రీను(25) అనే యువకుడు శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ నరేంద్ర తెలిపిన వివరాల మేరకు వెంకటశ్రీను ఎస్‌బీఐ మిని నెట్‌బ్యాంకింగ్ నందు జాబ్ చేస్తుండేవాడని అతనికి అప్పుడప్పుడు కడుపునొప్పి వస్తుండేదన్నారు. ఎంత మంది డాక్టర్లకు చూపించినా నయంకాకపోవడంతో ఇంట్లో ఎవరులేని సమయంలో ఉయ్యాల కొండకి ఉరివేసుకుని వేలాడుతుండగా స్థానికులు గమనించి అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. అక్కడ వైద్యులు పరిక్షించి వెంకటశ్రీను మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉద్యాన పంటలను సద్వినియోగం చేసుకోండి



**చాగలమర్రి, జూన్24, ప్రభాతవార్త:** గ్రామాల్లో ఉపాధి పథకంలో రైతులకు వందశాతం సబ్సిడీతో ఇస్తున్న ఉద్యాన పంటలను సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి తెలియజేశారు. మండలంలోని చెంచుగూడెం గ్రామంలో చెంచు రైతులకు ఉద్యాన పంటలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో 17 రకాల ఉద్యాన పంటలకు వంద శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీవో నిర్మలా దేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామళ్లకోట రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు వేయిస్తాం



**వెల్దుర్తి, జూన్24, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో రామళ్లకోట రోడ్డు నందు 5 రోడ్ల కూడలిలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరిగి చాలా మంది గాయపడ్డారు. ఒక విద్యార్థి, ఒక యువకుడు, ఒక ఆటోడ్రైవర్ ఇలా చాలా మంది ప్రమాదాలకు గురై గాయపడ్డారు. ఈ విషయంపై స్పందించిన మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి విద్యార్థుల తల్లి తండ్రులు, గ్రామసర్పంచ్‌తో కలిసి స్పీడ్‌బ్రేకర్లు వేసేందుకు స్థలాన్ని శనివారం పరిశీలించారు. వీలైనంత త్వరలో స్పీడ్‌బ్రేకర్లు వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాలనీవాసులు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్థరాత్రి ఇంట్లో చోరీ



**నందవరం, జూన్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముగతి గ్రామంలో శుక్రవారం అర్థరాత్రి ఇంట్లో చోరీ జరిగింది. నందవరం ఎస్ఐ తిమ్మయ్య తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గొల్ల పవన్ తండ్రి గొల్ల పెద్ద రాముడు, గొల్ల లక్ష్మీ మనువడు ఇంటిపై కప్పుపై నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి రూ.60 వేల నగదు, 80 తులాల వెండి, 2 తులాల బంగారం అపహరించారు. ఉదయం లేచి చూడగానే తన ఇంట్లో దొంగలు పడి దోచుకెళ్లారని లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదుల అనంతరం పోలీసులు అక్కడకు చేరుకొని కూ ్యస్టీమ్‌తో పరిశీలించి విచారణ చేపట్టారు. గ్రామంలోని ప్రజలు ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## సి.ఎం.రిలీఫ్ ఫండ్ పంపిణి



**నందికొట్కూరు, జూన్ 24, ప్రభాతవార్త:** పాముల పాడు మండలం దుద్యాల గ్రామానికి కె.విజయమ్మకు మంజూరు సి.ఎం.రిలీఫ్ ఫండ్ రూ.90 వేల చెక్కును నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ఆమె కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఆమె భర్త విజయమోహన్ అనారోగ్యానికి గురై మృతిచెందాడు, చికిత్స కోసం దరఖాస్తు చేసుకొని ఉండడంతో మంజూరు అయిన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌సుకూర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులేకుండా గ్రావెల్ తరలింపు

**- 5 ట్రాక్టర్లు, 1 జెసిబిని సీజ్ చేసిన పోలీసులు**

**- ఎర్రమట్టి నిషేదానికి తూట్లు పొడిచిన వైకాపా నేత**

**కోడుమూరు, జూన్ 24, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం చిల్లబండ నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్‌పై పోలీసులు దాడులు చేశారు. రాత్రి గోరంట్ల గ్రామానికి చెందిన వైసీపీ వర్గంలోని ఒక వర్గం నాయకుని ప్రమేయంతో గ్రావెల్ తరలింపుకు పూనుకున్నట్లు సమాచారం. మండలంలోని చిల్లబండ కొండ నుంచి ఎర్రమట్టిని జెసిబితో తవ్వించి ఎర్రమట్టిని ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన మరో వర్గం నాయకుడు అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న విషయంను కోడుమూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు హుటా హుటిన చిల్లబండ క్వారీ దగ్గరకు వెళ్లి అక్కడ గ్రావెల్‌కు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్న 5 ట్రాక్టర్లును పట్టుకున్నారు. అంతే గాక ఎర్రమట్టి తవ్వేందుకు వినియోగించిన జెసిబిను కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని వాటిని కోడుమూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సీజ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎర్రమట్టి తరలింపును నిషేదించినా ఆ ఆదేశాలను అమలు పరా ్చల్సిన వైకాపా నేతలు నిషేదానికి తూట్లు పొడవడం గమనార్హం.

**ఎస్.ఐ వివరణ :** కోడుమూరు మండలం చిల్లబండ కొండ నుంచి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లపై ఎస్.ఐ శ్రీనివాసులను వివరణ కోరగా మట్టిని తరలిస్తూ పట్టుబడిన వాటిని స్థానిక రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోతున్నామని సమాధానం ఇచ్చారు.



# రైతుల పక్షపాతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం - ఎమ్మెల్యే కాటసాని

**- ఎస్సీ,ఎస్టీ రైతులకు 90శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్న ప్రభుత్వం**



**బనగానపల్లె, జూన్24, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో సంజామల మండలం ఆకుమల్ల ప్రాజెక్టు కమలపురి వాటర్ షెడ్ పరిధిలో ల ఆకుమల్ల, బొందలదిన్నె, ఒత్రమాన్‌దిన్నె, కమలపురి, ముదిగేడు, నట్లకొత్తూరు, వసంతాపురం గ్రామాలకు చెందిన 328మంది రైతులకు రూ.1,64,98,700ల విలువచేసే వ్యవసాయ పనిముట్లను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఆయన చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుభరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.13,500లు రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించడమే కాకుండా రైతు పండించిన పంటలను సైతం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటనష్టపోయిన రైతులకు ఆ సీజన్‌లో పంటనష్ట పరిహారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రైతు పంటబీమాను సైతం ప్రభుత్వమే రైతుల తరుపున ఇన్సు రెన్స్ చేయడం జరుగుతుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న వైసీపీ ప్రభుత్వం మేలును రైతులు మరచిపోకూడదని ఆయన తెలియజేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అప్పుడే పార్టీలకు, కులాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్‌షెడ్ అడిషనల్ పీడీ సలీంబాషా, ఈవో విజేత, టీవో బ్రహ్మానందరెడ్డి, రమణలతోపాటు వైసీపీ నాయకులు గౌరిగారి కిరణ్‌కుమార్‌రెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను సుసంపన్నులుగా చేయడమే టిడిపి మేనిఫెస్టో ధ్యేయం



**నంద్యాల, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో పథకం తొలిదశ ప్రకటించడంతో వైసీపీ నేతల గుండెల్లో గుబులు రేపుతుందని వారు అంతర్మథనం లో పడిపోయారని టిడిపి పార్లమెంటు కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో ఇంచార్జీ శేఖర్ అధ్వర ంలో ఇంటింటికి మేనిఫెస్టోను పంపిణి చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలాజీ కాంప్లెక్స్ బిలాల్ నగర్‌నందు పర్యటించారు. టిడిపి బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందనాయుడు, బోయ రామకృష్ణ, టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో వుంచుకొని హామీల అమలు సాధ్యమయ్యే మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం పేదలను సుసంపన్నులు చేయడం అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించడం టిడిపి ముఖ్య అజెండా అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ప్రతికార్యకర్త పనిచేయాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకునేందుకు ప్రతికార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందవరం ఆర్‌బీకే కేంద్రాలను సందర్శించిన వ్యవసాయాధికారి



**బనగానపల్లెరూరల్, జూన్24, ప్రభా తవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలోని రైతుభరోసా కేంద్రాలు 1,2లను మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ అనుసంధానంతో ప్రతిఒక్క ఆర్‌బీకే పరిధిలో 25 మట్టి నమునాలను సేకరించి పరిక్షించి పంపడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అదే విధంగా నందవరం గ్రామంలో నారాయణరెడ్డి పొలంలో మట్టి నమునాలను సేకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తదనంతరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎరువుల నిల్వలు మరియు వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించ డం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇందులో భాగంగానే ఎరువులను రైతులకు అవసరమైన మేరకు తెప్పించి పంపిణీ చేయాల్సిందిగా మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి సిబ్బందిని ఆదేశించారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**పత్తికొండ, జూన్24, ప్రభాతవార్త:** పత్తికొండ మండలం కనకదిన్నె గ్రామం పట్టణంలోనికి వస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పత్తికొండ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా ముగ్గురు ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, ట్రాక్టర్ల యజమానుల పై కేసు నమోదు చేయడం జరిగింది. వీటి పై తహసీల్దార్, మైనింగ్ అధికారులకు రిపోర్టులు పంపుతామని ఎస్ఐ గోపాల్ తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదుచేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## మల్లన్న క్షేత్రంలో అగరుబత్తిల కౌంటర్‌ను ప్రారంబించిన ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్24, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో నూతనంగా కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న చేతుల మీదుగా అగరుబత్తిలు, దూఫ్ స్టిక్స్ వంటి కౌంటర్‌లను శుక్రవారంనాడు ప్రారంబించారు. ముందుగా శాస్త్రోక్తంగా పూజాది కాలు నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన లో ఈఓ లవన్న, ద్వారకా తిరుమలకు చేందిని స్టాల్స్ నిర్వహకులు చేబోలు రాజేష్, ఏఈఓ హరిదాసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహకులు చేబోలు రాజేష్ ఈఓ లవన్నకు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహకరించారు. ఈ సందర్భంగా ఈఓ లవన్న మాట్లడుతూ శ్రీశైలక్షేత్రంలో శ్రీస్వామి మరియు అమ్మవార్లకి అలంకరించిన పూలు వృద కాకుండా వాటిని రిసైక్లింగ్ చేసి సుగంద పరిమళాలు వేదజల్లే అగరుబత్తిలను మరియు గోఆధారిత ఉత్పత్తులను తయారు చేసి క్షేత్రంను సందర్శించే భక్తులకు కౌంటర్లలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా నిర్వహకులు చేబోలు రాజేష్ మాట్లడుతూ దేవాలయాలను సందర్శించే భక్తులకు సుగంద పరిమాళాలు వేదజల్లే ఉత్పత్తులను తామే స్వయంగా తయారు చేసి ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రముఖ ఆలయాల్లో భక్తులకు విక్రయించడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా శ్రీశైలం మహపుణ్యక్షేత్రంకు ఆయా రాష్ట్రల నుండి భక్తులు ఆద్యాత్మికభావంతో పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు కనుక శ్రీ స్వామిఅమ్మవార్లకు అలంకరించిన పూలతో అయా ఉత్పత్తులను అందించడం తమకు సంతోషంగా ఉందని చెప్పారు. ఈ యొక్క ఉత్పత్తులను విక్రయి ంచేందుకు తాము టెండర్ ప్రక్రియను అనుసరించి తయారి, స్టాల్స్ నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు.

## 1998 డిఎస్సీఅభ్యర్థులకు పోస్టింగ్ నియామకాలు

**నంద్యాల విద్య, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర కమిషనరు ఇచ్చిన అదేశాల మేరకు డిఎస్సీ 1998 అర్హులైన అభ్యర్థులకు మినిమం టైం స్కేల్ కింద శనివారం తిరిగి రీ కౌన్సిలింగ్ నిర్వహించి 205 మంది అభ్యర్థులకు పోస్టింగ్ అర్డర్ ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వి రంగారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. వీరు అందరు సోమవారం విధుల్లో చేరాలని అదేశించారు. పూర్తిగా కాంట్రాక్టు పద్దతిలో ఈ నియామకాలు ఉంటాయని ఎలాంటి అలవెన్స్‌లు, చెల్లించబడవని 2015 పిఆర్సీ ప్రకారం మినిమం టైంస్కేల్ నందు నియామకాలు చేపట్టారన్నారు. ఇతర రెగు ్యలర్ ఉపాధ్యాయులు మాదిరిగానే విధులు నిర్వహించాలని ఏదైనా చర్యలు తీసుకోవాలంటే ఏపీ సివిల్ సర్వీస్ సిసిఎ రూల్ 1991 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఉత్తర్వుల మేరకు వీరిని విధుల్లోచేర్చుకోవాలని అదేశించారు. విధుల్లో చేరేముందు రూ.110 నాన్‌జ్యూడిషియల్ స్టాంప్‌పై నిబంధనల మేరకు సంతకాలు చేయాలని సూచించారు.

## గడపగడపకు మన ప్రభుత్వం దిగ్విజయంగా పూర్తి- ఎమ్మెల్యే ఆర్థర్



**జూపాడుబంగ్లా, జూన్ 24 ప్రభాతవార్త :** జూపాడు బంగ్లా మండలంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం దిగ్విజయంగా పూర్తైందని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మండలంలోని మండ్లెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని సచివాలయం-2 పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో, నాగేళ్లలో అమలు చేసిన హామీలు..ఇంటి యజమానురాలైన అక్కచెల్లమ్మలకు సిఎం జగన్ అందజేసిన బుక్‌లేట్ లను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా లేని రీతిలో నాగేళ్లలో సంక్షేమ పథకాల ద్వారా ఆ ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాలను వివరించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేశామని గుర్తు చేయడం జరిగిందన్నారు. గడపగడపకు ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. గడపగడప ద్వారా ప్రజల సమస్యలు విని అక్కడిక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆర్థర్ క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్టల క ృపమ్మ, తహశీల్దార్ పుల్లయ్య యాదవ్, సిఐ సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ సుబ్రమణ్యం శర్మ, ట్రాన్స్‌కో ఎఈ రామాచారి, ఎపిఎం అంబమ్మ, ఏపిఓ గౌరీ బాయి, గ్రామ నాయకుడు గు ఒడెడ్డి భాష్కరరెడ్డి, శివానందరెడ్డి, దేవసాయం, సర్పంచ్ బాలమద్దిలేటి, జంగాల పెద్దన్న, కరుణాకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగుకు అదును దాటలేదు రైతులు ఆందోళన చెందవద్దు

**గోనెగండ్ల జూన్ 24 ప్రభాతవార్త :** వివిధ పంటలను సాగు చేసుకునేందుకు సమయం దాటిపోలేదని ఇంకా సమయం ఉందని రైతులు ఆందోళన చెందనవసరం లేదని వ్యవసాయశాఖ ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఎవో హేమలత రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పలు పంట పొలాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పంటను సాగు చేసుకునే రైతులు 125 రోజుల కన్న తక్కువ సమయంలో పంట చేతికి అందే రకం వరిని సాగు చేసుకోవాలని, నేరుగా విత్తు పద్దతి పై శ్రద్ధ వహించాలన్నారు. అలాగే జూలై నెల 20వ తేదీ వరకు పత్తి పంటను సాగు చేసుకోవచ్చునని తెలిపారు. తెలిక నెలలో 50-60మి.మీ, బరువు నెలలో 60-75మి,మీ, వర్షపాతం నమోదు అయిన తరువాతనే పత్తి సాగు చేసుకోవాలన్నారు. పత్తిలో అంతర్ పంటగా కందిని సాగు చేసుకోవాలని అధిక దిగుబడిని ఇస్తుందని తెలిపారు. సరైన యాజమాన్యం పద్దతుల ద్వార ఆగస్టు నెల 15వరకు కందిని సాగు చేసుకోవచ్చునని తెలిపారు. మొక్కజోన్న పంటను జూలై 15వరకు సాగు చేసుకొవచ్చునన్నారు. పెసర, మినుములను జూలై 15వరకు, ఆరుతడి పంటలైన ఆముదాలు, పొద్దుతిరుగుడు, ఉలువలు, జూలై 31వరకు సాగు చేసుకోవచ్చునని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

## ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**- మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ**



**ఆలూరు, జూన్ 24, ప్రభాతవార్త :** ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. శనివారం ఆలూరు మార్కెట్‌యార్డు నందు మార్కెట్‌యార్డు కార్యదర్శి శాంతలకుమార్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ ఆలూరు మార్కెట్‌యార్డు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానన్నారు. మార్కెట్ యార్డు నందు ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్డుకు ముందుభాగంలో వ్యాపార సముదాయాలు నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని రైతులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. మార్కెట్‌యార్డు అభివృద్దే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్నఈరన్న, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**పత్తికొండ, జూన్ 24, ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అనన్నారు. శనివారం మండల పరిధిలోని పందికోన గ్రామంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుని అడిగి తెలుసుకున్నారు. అవ్వ, తాతలని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో ముందుకు సాగారు. గ్రామంలో నెలకొన్న సిసి రోడ్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పిఆర్ఏఈకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు గ్రామస్తులు ఎమె ్మల్యే శ్రీదేవమ్మకు పూలమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార ్యక్రమంలో పత్తికొండ మండల అధికారులు, మండల వైసిపి నాయకులు, పందికోన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రేషన్ బియ్యం స్వాధీనం



**మంత్రాలయం, జూన్ 24, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు దేవనకొండ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన త్రిసత్ర, కర్ణాటక రాష్ట్రం, రాయచూరు పట్టణానికి చెందిన శివరాజు, మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చె ందిన ఎరుకల నాగరాజు అనే ముగ్గురు వ్యక్తులు ఓ టెంపో వాహనంలో సుమారు 40 సంచుల రేషన్ బియ్యాని తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు. వాహనంలో 16 కి ్వంటాళ్ళ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆర్ఐ ఆనంద్ సమక్షంలో పంచానామా నిర్వహించి ప్రభుత్వ బియ్యాన్ని గోడౌన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. వీరివెంట హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, విఆర్ఓ భీమన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా :- ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**మద్దికెర, జూన్ 24, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మద్దికెరలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ పెరవలి రంగనాథస్వామి నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా దస్తగిరిగౌడ్ మరియు పాలక మండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార ్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికై ప్రభుత్వం నుంచి సిజిఎఫ్(కామన్ గుడ్ ఫండ్ గ్రాంట్) కింద రూ.68లక్షలు మంజూరు చేశామని తెలిపారు. ఆలయ అధికారులు, టిటిడి కళ్యాణ మండపం మరియు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ కావాలని ఎమ్మెల్యేకి విన్నవించగా ఆర్‌ఓ ప్లాంట్‌కు మరియు టిటిడి మినీ కళ్యాణ మండపంకు ప్రతిపాదనలు సిద్దం చేసి అనుమతులు వచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. పెరవలి ఆలయ ఇన్‌స్పెక్టర్, ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్, పెరవలి గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొనా ్నరు.

## పండుగలు ప్రశాంతంగా జరుపుకోండి



**హొళగుంద, జూన్ 24, ప్రభాతవార్త :** పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అన్ని మతాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామాల్లో అందరు కలిసికట్టుగా ఉండి పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అందరు అన్నదమ్ముదల వలె కలిసిమెలసి జీవనం సాగించాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ వెంకటేష్, హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు, తహశీల్దార్ హుసేన్‌సాబ్, గ్రామ పెద్దలు రాజా పంపన్నగౌడ్, ఎంపిపి తనయుడు ఈసా, మండల కన్వీనర్ షఫీవుల్లా, వైసిపి నాయకులు కుమారస్వామి, ఎల్లార్తి దర్గప్ప, కెఎస్‌వి వాహిద్, నల్లమల్లేష్, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.